## పద్మభూషణ్ గ్రహీత బాలకృష్ణను అభినందిస్తున్న మంత్రి రాంప్రసాదరెడ్డి



వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## కలెక్టరేట్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

రాయచోటి, జనవరి 26 ప్రభాత వార్త



76వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం ఉదయం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ పతాకావిష్కరణ చేసి, జాతీయ జెండాకు వందనం గావించిన తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అంతకుముందుగా కలెక్టరేట్ ప్రవేశ ద్వారం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, కలెక్టరేట్ ఏవో నాగభూషణం, కోఆర్డినేషన్ సెక్షన్ నరసింహ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలక్టరేట్ సూపరింటెండెంట్లు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు.

# వాడ వాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా









జాతీయ సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియాదేవి పిలుపునిచ్చారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుందని వాటిని పూర్తిస్థాయిలో అధికమించేందుకు, దేశ సమగ్రత సార్వభౌమత్వం కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎందరో త్యాగదనుల పోరాటం వల్లే దేశానికి స్వాతంత్రం లభించింది అని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తిని కొనియాడారు. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే సంతోషంగా ఉంటుందన్నారు. సమాజంలో అన్ని వర్గాలు ఆర్థిక అసమానతలనుంచి బయటపడ్డప్పుడే గణతంత్ర దినోత్సవానికి సార్థకత ఉంటుందన్నారు. అంతకుముందు ఎన్సిసి క్యాడేట్ ల నుంచి ఆమె గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి ప్రతిభా సర్టిఫికెట్లను అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామ్నాథ్ హెగ్డే, తాసిల్దార్ పీర్ మున్ని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజంపేట అర్బన్, జనవరి 26 ప్రభాతవార్త

# ఘనంగా గణతంత్ర వేడుకలు

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం ఎమ్మెల్యే, అధికారులచే జెండా ఎగురవేత

మదనపల్లె, జనవరి 26 ప్రభాతవార్త :



76వ గణతంత్ర దినోత్సవాన్ని మదనపల్లెలో ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, కమీషనర్ ప్రమీలలు జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా వారు గణతంత్ర దినోత్సవం గురించి తెలియజేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు , టిడిపి నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం కార్యకర్తలకు, ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ ఆధ్వర్యంలో జెండా విస్కరించారు. డిఎస్‌పి కొండయ్యనాయుడు, సిఐలు, ఎస్ఐలు వారి వారి స్టేషన్లలో జెండా ఎగురవేశారు. వెలుగు ప్రత్యేక పాఠశాలలో కార్యదర్శి ఉదయ్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కురవంకలో సర్పంచ్ చలపతి జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని జరిపారు. ఎమ్మార్పీఎస్, బాస్, జనసేన, టిడిపి నాయకులు వారి వారి పార్టీ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఆర్టీసి బస్టాండులో డిఎంలు వెంకటరమణారెడ్డి జెండాను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండా ఎగురవేశారు. విజయభారతి స్కూల్‌లో కరస్పాండెంట్ సేతు జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొన్నారు. పలు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వెన్నల జెండాను ఎగురవేశారు.

### 76వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా రూ.1031.12 కోట్ల ఆస్తుల పంపిణీ..

ఈ సందర్భంగా 10712 యూనిట్లకు సంబంధించి 95494 మంది లబ్ధిదారులకు రూ. 1031.12 కోట్ల ఆస్తులను జిల్లా కలెక్టరు శ్రీధర్ చెరుకూరి, జేసీ అదితి సింగ్ సంబంధిత అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఇందులో....... డిఆర్డీఏ ద్వారా బ్యాంకు లింకేజీ క్రింద 48730 మంది లబ్దిదారులకు రూ 419.19 కోట్లు. స్త్రీ నిధి క్రింద 11326 మంది లబ్దిదారులకు రూ. 73.26 కోట్లు. .. మెప్మా ద్వారా బ్యాంకు లింకేజీ క్రింద 35410 మంది లబ్దిదారులకు రూ 537.87 కోట్లు... విభిన్న ప్రతిభావంతుల సంస్థ ద్వారా నేషనల్ హ్యాండీక్యాంప్డ్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రింద 5 మంది లబ్ధిదారులకు రూ 0.25 కోట్లు, లాప్టాప్ల పథకం కింద 11మంది లబ్ధిదారులకు రూ 0.33కోట్లు, బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్స్ పథకం కింద నలుగురి లబ్ధిదారులకు రూ 0.18కోట్లు,చెవిటి మిషన్ల పథకం కింద ఎనిమిది మంది లబ్ధిదారులకు రూ 0.04కోట్లు.

## గణనీయంగా గణతంత్ర దినోత్సవం రోజు మద్యం, మాంసం విక్రయాలు

రాజంపేట, జనవరి 26,ప్రభాత వార్త.



- ముందు సీజ్ వెనుక లూజ్.
- పోలీసులది ప్రేక్షక పాత్ర మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ.
- యదేచ్చగా విక్రయాలు డబుల్ రేట్లతో ధరలు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం రాజంపేట,రైల్వే కోడూరు నియోజకవర్గంలో గణనీయంగా మద్యం, మాంసం విక్రయాలు మామూలుగానే కొనసాగాయి. షాపులకు ముందు డోర్లకు సీజ్ చేసి వెనుక డోర్లు ఓపెన్ చేసి ముందు సీజు వెనుక లూజు అన్న చందంగా మద్యం విక్రయాలు డబుల్ రేట్లతో దర్జాగా మద్యం షాపుల యజమానులు గుమస్తాలను పెట్టి విక్రయించారు. అదేవిధంగానే మాంసం విక్రయాలు కూడా డబుల్ రేట్లతోనే యదేచ్ఛగా నిర్వహించారు. మామూలు రోజుల్లో 10 గంటలకు మద్యం షాపులు తెరిస్తే గణతంత్ర దినోత్సవం రోజున ఆదివారం గణనీయంగా విక్రయాలు సాగించేందుకు తెల్లవారుజామున 6 నుంచే మద్యం విక్రయాలను షాపుల యజమానులు దుకాణాల వెనుక వైపు తలుపులు తెరిచి యదేచ్ఛగా విక్రయించడం గణతంత్ర దినోత్సవానికి గొప్ప ఘనతనే తెచ్చిపెట్టిన దినంగా చెప్పుకోవచ్చు. వీటి పట్ల చర్యలు తీసుకోవలసిన పోలీసులు పట్టి పట్టనట్లు వ్యవహరించినట్లే తెలుస్తుంది. మరి సంబంధిత ఎక్సైజ్ శాఖ మముళ్ళ మత్తులో జోగుతున్నారనడానికి ఏమాత్రం సందేహం లేదు. రాజంపేట డివిజన్ పరిధిలోని రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి, చిట్వేలి, రైల్వేకోడూరు మండలాలలో ఉదయం 6 గంటల నుంచి గణనీయంగా డబుల్ రేట్లతో మద్యం విక్రయాలు జోరుగా సాగడం జరిగింది. షాపుల వద్దే వెనుక వైపు యదేచ్ఛగా మద్యం విక్రయాలు జరుగుతుంటే వాటి వైపు కన్నెత్తి చూడకుండా పల్లెల్లో బెల్ట్ షాపులపై నామమాత్రంగా విక్రియాలను అడ్డుకుని కేసులు పెట్టినట్టు కూడా తెలుస్తుంది. రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి, చిట్వేలి మండలం, కోడూరు మండలాలలో అక్రమ మద్యం విక్రయాలపై సంబంధిత ఎస్ఐలను వివరణ కోరగా తమ పరిధిలో ఎక్కడ మద్యం విక్రయించినట్లు తమ దృష్టికి రాలేదన్నారు. అదేవిధంగా రాజంపేట ఎక్సైజ్ సీఐ మల్లికాను వివరణ కోరగా నియోజకవర్గంలో ముందు జాగ్రత్త చర్యగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పుల్లంపేట మండలంలో ఉదయం నుంచి గట్టి నిగా పెట్టడం కూడా జరిగిందని, నియోజకవర్గంలో ఎక్కడ మద్యం విక్రియాలను గణతంత్రం దినోత్సవం రోజు జరగకుండా చూసామన్నారు. రైల్వే కోడూరు సిఐ తులసిని వివరణ కోరగా ఓబుల వారి పల్లి లో ఒకటి, చిట్వేలి లో రెండు, కోడూరులో 18 బెల్ట్ షాపులను కలిపి నియోజకవర్గ వ్యాప్తంగా 21 మంది మీద కేసులు నమోదు చేసి వారి వద్దనున్న సరుకును స్వాధీనం చేసు కున్నామని తెలిపారు.

## కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట ఎమ్మెల్యే



వీరబల్లి, జనవరి 26, ప్రభాతవార్త:

వీరబల్లి మండలం దిగువరాచపల్లి పంచాయతీలో కల్లేవాళ్ళపల్లి కి చెందినచెందిన కొత్తఆదినారాయణ రెడ్డి కుమారుల కేశఖండన కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట శాసన సభ్యులు శ్రీ ఆకేపాటి. అమరనాథ్ రెడ్డి ఆదివారం పాల్గొనడం జరిగింది. పాల్గొని వారిని ఆశీర్వదించారు.

..ఈ కార్యక్రమంలో వీరితో పాటు వీరబల్లి మండల మాజీ ఎంపీపీ గాలివీటి. విజయ భాస్కర్ రెడ్డి గారు,వీరబల్లి ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాథ్ రెడ్డి గారు,వీరబల్లి మండల వైసీపీ నాయకులు గాలివీటి. వీరనాగిరెడ్డి గారు, పెద్దివీడు సర్పంచ్ తాటిగుట్ల. నాగిరెడ్డి గారు, దిగువ రాచపల్లి సర్పంచ్ రవి కుమార్,దిగువరాచపల్లి వైస్ సర్పంచ్ గుర్రయ్య,వైసీపీ నాయకులు తారకేశ్వర్ రెడ్డి,సుంకు రవీంద్ర,రామచెన్నారెడ్డి, జయన్న, సహదేవ రెడ్డి, విజయరాజు, కళ్ళే రెడ్డెయ్య, శంకర్ రెడ్డి,జయరామ్,జయరామ్,విశ్వనాథ,లక్ష్మణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

### లారీ ఢీకొని ఇద్దరు, ట్రాక్టర్ ఢీకొని ఓ చిన్నారి మృతి

మదనపల్లెక్రైం, జనవరి 26 ప్రభాతవార్త



ఫయాజ్‌ఆలీ (ఫైల్‌పోటో)మెహేంద్ర (ఫైల్‌పోటో) జ్ఞానవి (ఫైల్‌ఫోటో

:వేర్వేరు రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందిన సంఘటన ఆదివారం జరిగింది. బి.కొత్తకోటలో ఆగివున్న లారీని టెంపో ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందగా, ఇంటి ముందు అడుకుంటున్న ఏడాదన్నర చిన్నారిని ట్రాక్టర్ ఢీకొంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. రాయచోటి పట్టణం నందనవీధికి చెందిన ఫయాజ్‌ఆలీ (28), సిబ్యాలకు చెందిన డి.మహేంద్ర (22)లు కోళ్లు తీసుకురావటానికి టెంపోలో మొలకలచెరువుకు వెళ్లారు. తిరిగి రాయచోటికి వెళ్లుతుండగా బి.కొత్తకోట సమీపంలో అగివున్న లారీ ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఇద్దరు టెంపోలో ఇర్కుకుపోవటంతో బి.కొత్తకోట పోలీసులు అక్కడికి చేరుకుని జెసిబి సహాయంతో బయటకు తీశారు. కేసు నమోదు చేసి మృతదేహాలను శవపరీక్షల నిమిత్తం మదనపల్లె ఆసుపత్రి మార్చురీకి తరలించారు. అలాగే నిమ్మనపల్లి మండలం కొండయ్యగారిపల్లికి చెందిన సతీష్, పవిత్ర దంపతుల కుమార్తె జ్ఞానవి (2) ఇంటిముందు ఆడుకుంటుండగా ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో చినఅ్నరి అక్కడికక్కడే మృతి చెందింది. నిమ్మనపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహంను మదనపల్లె ఆసుపత్రి మార్చురీకి తరలించారు.




పెద్దకర్మ

ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను మాకు పంచి, భౌతికంగా మా ముందు లేకున్నా మీ జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మా మనస్సులో మెదులుతూనే ఉంటాయి... మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని మనసారా ప్రార్థిస్తూ...

శోకతప్త హృదయాలతో...

కీ॥శే॥ పెద్దిరెడ్డి మాధవరెడ్డి గారు
ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ (రిటైర్డ్),
తంగేడుపల్లె గ్రామం, బి.కోడూరు మండలం, కడప జిల్లా.
జననం: 20.04.1947 మరణం: 17.01.2025

పెద్దకర్మ :
తేది: 27.01.2025
ఉదయం 11.00 గం॥లకు
తంగేడుపల్లె గ్రామం,
బి.కోడూరు మండలం.

ఇట్లు : కుటుంబ సభ్యులు

## పెళ్లి చేసుకుంటానని మోసగించిన యువకుడిపై ఫోక్సో కేసు నమోదు

కలికిరి, జనవరి 26, ప్రభాతవార్త: పెళ్లి చేసుకుంటానని ఓ మైనర్ బాలికను నమ్మించి శారీరకంగా వాడుకొని మోసగించిన గడి గ్రామానికి చెందిన యువకుడు జునైద్‌పై ఫోక్సో కేసు కలికిరి పీఎస్‌లో నమోదైన సంఘటన చోటు చేసుకుంది. రొంపిచెర్ల మండలం చెందిన ఎస్.సుమియా కుమార్తె మైనర్ బాలిక గడి గ్రామంలో అమ్మమ్మ ఇంట్లో ఉంటూ చదువుకుంటోంది. అదే గ్రామానికి చెందిన జునైద్ పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి రాత్రివేళలో తన కారులో తీసుకెళ్లి గడి గ్రామానికి చెందిన సమీపంలోని తమ పొలం వద్ద శారీరకంగా వాడుకోవడం జరిగింది. ఈ విషయమై మైనర్ బాలిక తల్లి తన బిడ్డ అయిన మైనర్ బాలికను మాయ మాటలు చెప్పి మోసగించడంతో పాటు లైంగికంగా, శారీరకంగా వాడుకొని అన్యాయం చేశాడని కలికిరి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ కేసు నమోదు చేశారు. ఆ కేసుకు సంబంధించి కలికిరి సీఐ దర్యాప్తు చేస్తున్నారు.

## కలికిరి మండలంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కలికిరి, జనవరి 26, ప్రభాతవార్త: కలికిరి మండంలో ఆదివారం 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహేశ్వరీ భాయ్ భరతమాత చిత్రపటానికి భారత రాజ్యాంగ రచయిత బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించి అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భానుమూర్తిరావు, కలికిరి పీఎస్‌లో సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి, కలికిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డా.పవన్‌కుమార్, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ ముజీబర్ రెహమాన్, ట్రాన్స్‌కో ఏడీ శివయ్య, వెలుగు కార్యాలయంలో ఏపీవో దేవసేన ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. 14 పంచాయతీ సచివాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి జాతీయ జెండాను ఎగురవేసి వేడుకల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమాలలో డిప్యూటీ తహసీల్దార్ నవీన్, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది, ఐసీడీఎస్ వెలుగు కార్యాలయ సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు డా.లోకవర్ధన్ ఉత్తమ సేవా పురస్కారం



కలికిరి, జనవరి 26, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లా ఎన్టీఆర్ వైద్యసేవల కోఆర్డినేటర్ డా.పి.లోకవర్ధన్‌కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. అన్నమయ్య జిల్లాలో పర్యటిస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు డా.ఎన్టీఆర్ వైద్య సేవలందించడంలో ప్రభుత్వం ఆయన సేవలు గుర్తించి ఉత్తమ సేవా పురస్కారం అందించింది. ఈ ఉత్తమా సేవా పురస్కారాన్ని ఆదివారం 76వ గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా డా.లోకవర్ధన్ పురస్కారాన్ని అందుకున్నారు.

## మర్రికుంటపల్లెలో ఘనంగా గణతతంత్ర దినోత్సవ వేడుకలు



కలికిరి, జనవరి 26, ప్రభాతవార్త: మండలంలోని మర్రికుంటపల్లె సచివాలయంలో ఆదివారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ ఆధ్వర్యంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. భారత రాజ్యాంగ రచయిత డా.బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, భరత మాత చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, తెదేపా నాయకులు కొటాల చల్లయ్య, వెంకట పతి, కలికిరి మండలం తెలుగు యువత అధ్యక్షులు శ్రీనివాసులు, టీడీపీ సీనియర్ నాయకులు శంకరయ్య, వెంకటపతి, ఒంబాల రెడ్డయ్య, పంచాయతీ వార్డు మెంబర్ శంకరయ్య, తెదేపా యువ నాయకులు ఎ.వెంకటరమణ, ఎ.శ్రీనివాసులు, పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి గిరి, సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్‌కుమార్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



జమ్మలమడుగు, జనవరి 26, ప్రభాతవార్త: జమ్మలమడుగు బీజేపీ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి ఆదేశాల మేరకు జమ్మలమడుగు అసెంబ్లీ కన్వీనర్ మోరగుడి గ్రామ సర్పంచ్ సీజే కొండయ్య ఆధ్వర్యంలో జాతీయ జెండాను కొండాపురం మండలం ఇన్‌ఛార్జి మరియు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సోదరుడు సి.శివనారాయణరెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు మండల అర్బన్ అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి, జమ్మలమడుగు రూరల్ అధ్యక్షుడు ధనుంజయ, 9వ వార్డు కౌన్సిలర్ బాణా శివరామలింగారెడ్డి, కౌన్సిలర్ పోలీస్ చంద్ర, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సురేష్, పెద్దముడియం మండల ఉపాధ్యక్షుడు ఎద్దుల శ్రీధర్‌రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మల్లీశ్వరి, పాలూరు మల్లికా, వాట్సాప్ యాప్ సోషల్ మీడియా కన్వీనర్ చవా చంద్రశేఖర్‌రెడ్డి, కిసాన్ మోర్చా కోశాధికారి లక్ష్మీనారాయణరావు, జమ్మలమడుగు పట్టణ నాయకులు శివ, శేషారెడ్డిపల్లె గ్రామ సర్పంచ్ దేవిరెడ్డి గురుశేఖర్‌రెడ్డి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉత్తమ వ్యవసాయాధికారిగా ముద్దనూరు మండల వ్యవసాయాధికారి




జమ్మలమడుగు, జనవరి 26, ప్రభాతవార్త: కప పోలీసు పరేడ్ మైదానంలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కడప జిల్లా కలెక్టర్ చెరకూరి శ్రీధర్ చేతుల మీదుగా ముద్దనూరు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి ఉత్తమ మండల వ్యవసాయాధికారిగా అవార్డు మరియు ప్రశంసా పత్రం అందుకున్నట్లు వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్దనూరు మండలం వ్యవసాయ శాఖలో క్షేత్రస్థాయిలో అమలు చేసే వివిధ రకాల పథకాలను రైతుల ముంగిటకు తీసుకెళ్లి అలాగే నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ సాగులో సలహాలు, సూచనలు, మెళకువలు అందిస్తూ కర్షక మిత్రులకు తోడ్పాటు అందిస్తున్నందుకు వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు తమ శ్రమ, సేవలను గుర్తించి ఉత్తమ అధికారిగా అవార్డు పొందేందుకు దోహదపడిన జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరావు, ఇతర ఉన్నతాధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రమ మన ఆయుధం అయితే విజయం మన బానిస అవుతుందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో పని చేస్తూ వ్యవసాయ శాఖలో నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ కర్షక మిత్రులకు అధికారిగా కాకుండా సేవకునిగా పని చేయడమే తమ అంతిమ లక్ష్యమన్నారు.

## వికలాంగుల పింఛను ఇప్పించండి మహాప్రభో..

### - 90 సంవత్సరాలు పైబడిన వృద్ధుడి మొర

కడప, జనవరి 26, ప్రభాతవార్త: చింతకొమ్మదిన్నె మండలం అప్పరాజుపల్లి గ్రామ నివాసి అయిన తోట రామిరెడ్డి(మాజీ వీఆర్వో) భౌతికంగా వికలాంగుడు. ఈయనకు ప్రభుత్వం మాజీ వీఆర్వోగా ఉన్నందున ఆయన పింఛను రూ.4వేలు ప్రతి నెలా ఇస్తూ గత 2022 నుంచి వచ్చే పింఛను కూడా రాకుండా నిలుపుదల చేయడం శోచనీయం. నాకు వికలాంగ పింఛను కింద ఇచ్చే మొత్తాన్ని అయినా ఇవ్వండి మహా ప్రభో అని అధికారులను వేడుకుంటున్నారు. ఈయన ప్రస్తుతం భార్య నుంచి వేరుగా ఉంటున్నాడు. రేషన్ కార్డు కూడా లేదని వాపోతున్నాడు. అలాగే సి.కె.దిన్నె మండలం గోపులాపురం గ్రామానికి చెందిన తోట స్వర్ణలత (తండ్రి లోకానందం) మానసిక వికలాంగురాలు ఈమెకు కూడా పింఛను ఇవ్వడం లేదని అధికారులు ఈ రెండు విషయాలపై తగు న్యాయం చేయగలరని వీరిద్దరూ వేడుకుంటున్నారు. సమాచారం హక్కు చట్టం నుంచి విషయం అడిగినా ఇంత వరకు సమాచారం ఇవ్వలేదని బాధితుడు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తమ గోడు విని తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## వ్యవసాయాధికారికి ఉత్తమ అవార్డు

### - కలెక్టరు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు పొందిన ఏవో జీపీ ఓబులేసు



పెండ్లిమర్రి, జనవరి 26, ప్రభాతవార్త: వ్యవసాయ శాఖలోని అన్ని పథకాలను అమలు పరచడంలో జిల్లాలోనే ముందంజలో ఉన్న పెండ్లిమర్రి వ్యవసాయాధికారి జి.పి.ఓబులేసు విశిష్ట సేవలకు గుర్తింపుగా జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి ఓబులేసు మాట్లాడుతూ వ్యవసాయ శాఖకు సంబంధించిన అన్ని పథకాలను నా వంతు బాధ్యతగా నిర్వర్తించానని అలాగే కింది స్థాయి సిబ్బంది నాకు అందించిన సహకారం మరువలేనిదని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న విఆర్డియెస్ సురేంద్రారెడ్డి



వీరబల్లి , జనవరి 26, ప్రభాత వార్త:

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అన్నమయ్య జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన ఉత్తమ సేవా పురస్కారాల కార్యక్రమంలో ఆదివారం విఆర్డియెస్ సురేంద్రారెడ్డి కలెక్టర్ చామకూరి శ్రీధర్,ఎస్పి విద్యా సాగర్ నాయుడు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

## పద్మభూషణ్ అవార్డు గ్రహీత బాలకృష్ణకు

## అభినందనలు తెలిపిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**హైదరాబాద్ లోని బాలకృష్ణ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి**



రాయచోటి, జనవరి 26 ప్రభాతవార్త

సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే, నటసింహం నందమూరి బాలకృష్ణ కు పద్మభూషణ్ పురస్కారానికి ఎంపికైన సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బాలకృష్ణను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...దశాబ్దాల తరబడి తన నటనతో కోట్లాది మంది తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుని వారి అభిమానాన్ని సొంతం చేసుకున్నారని ఆయనను కొనియాడారు.

## ఘనంగా అనంతపురం గంగమ్మకు పూజలు



లక్కిరెడ్డిపల్లి : జనవరి 26, ప్రభాతవార్త

మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసి యున్న గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు వచ్చిన భక్తులకుఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు అన్ని ఏర్పాట్లు చేశారు అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు పూజ కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో క్యూ లైన్లన్నీ కిక్కిరిసి పోయాయి ఆలయ ప్రాంగణమంతా భక్తులు కిక్కిరిసింది చెల్లు వంశీయులు గంగయ్య యాదవ్ , గణేష్ యాదవ్ లు సిఐ కొండారెడ్డి దంపతులకు దక్షిణ భాగాన్ని కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు అనంతరం వచ్చిన భక్తులకు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాసులు ,ఆలయ సిబ్బంది మధుసూదన్ రెడ్డి , మార్కండేయ, భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నూతన కమిటీ ఎన్నిక

వీరబల్లి, జనవరి26, ప్రభాతవార్త:

మండలంలోని పత్రికా విలేకర్ల నూతన కమిటీ నీ ఆదివారం స్థానిక ఎస్డికెఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఏ ఈశ్వరయ్య, ఉపాధ్యక్షుడుగా వైవీ రమణ, కార్యదర్శి గా రాజేంద్ర, ట్రెజరర్ గా రామాంజనేయులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి వి ఆర్ డి ఎస్ అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేకర్లు ఒక యూనియన్ గా ఏర్పడడం చాలా అభినందనీయం అన్నారు. ముఖ్యంగా విలేకర్లు తమ సమస్యను పరిష్కరించుకోడానికి యూనియన్ కీలక పాత్ర పోషిచుతుందని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ విలేకర్లు తమ మీద పెట్టిన బాధ్యతను నిక్కచ్చిగా నిర్వహించేందుకు పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేకరులు చంద్రశేఖర్, రమణయ్య, శ్రీనివాసులు, భాస్కర్, ప్రసాద్,సుధాకర్ రెడ్డి , రవి, రెడ్డి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేసిన వీఆర్వోకు అవార్డు



సుండుపల్లి, జనవరి26,ప్రభాతవార్త:

ప్రభుత్వ పథకాలను,సేవలను ప్రజలకు అందచేయడంలో ప్రతిభ కనబరిచిన అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం మడితాడు గ్రామ వీఆర్వో గ్రీష్మ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి,జేసీ ఆదర్శ రాజేంద్రన్,సబ్ కలెక్టర్ వైఖోమ్ నిధియా దేవి ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ పని తీరు కనబరచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందచేశారు.వృత్తి నిర్వహణలో భాగంగా తనను గుర్తించి ప్రశంసా పత్రాన్ని ఇవ్వడం పట్ల వీఆర్వో గ్రీష్మ సంతోషాన్ని వ్యక్తం చేశారు.వృత్తి నిర్వహణలో మరింత ఉన్నంతంగా పని చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు స్ఫూర్తిని ఇస్తాయని,తనకు ప్రశంసా పత్రాన్ని అందచేసిన జిల్లా కలెక్టర్,జేసీ ,సబ్ కలెక్టర్,సుండుపల్లి మండల తహసీల్దార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .వృత్తి నిర్వహణలో మెరుగైన సేవలు ప్రజలకు అందించడం కోసం మరింత ప్రయత్నిస్తానని ఆమె తెలిపారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ.



కలకడ జనవరి 26 ప్రభాతవార్త :

కేంద్రమైన కలకడ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో అబ్దుల్ రహీం తెలిపారు. మండలంలోని కలకడ సచివాలయం పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు వారికి అవసరమయ్యే నిత్యవసర సరుకులను సర్పంచ్ ప్యారి జాన్ ఆధ్వర్యంలో సోపులు, మాస్కులు, బ్లౌజులు, శానిటైజర్లు, తదితర వస్తువులను పంపిణీ చేసినట్లు తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు.



కలకడ జనవరి 26 ప్రభాతవార్త :

మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.మండల కేంద్రమైన కలకడ తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ ఫణి కుమార్, మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో అబ్దుల్ రహీం, సర్కిల్ కార్యాలయం నందు సిఐ గురునాథ, పోలీస్ స్టేషన్ నందు ఎస్సై రామాంజనేయులు, మండల స్థాయి కార్యాలయాల్లో ఆయా కార్యాలయాల అధికారులు, మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో ,గురుకుల పాఠశాల, ఆదర్శ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేటు పాఠశాలలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్, ఉపాధి, హౌసింగ్ కార్యాలయ, మరియు సచివాలయ సిబ్బంది 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండాను ఆవిష్కరించి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకున్నట్లు తెలిపారు. వినూత్న రీతిలో విద్యార్థుల ప్రదర్శన: మండల కేంద్రమైన కలకడ లో ఉన్న శ్రీ చైతన్య ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే వినూత్న రీతిలో ప్రదర్శనలు నిర్వహించారు.విద్యార్థులు దేశం కోసం పోరాడిన దేశ నాయకులు వేషాలతో ర్యాలీ నిర్వహించి స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట మనోహరం నిర్వహించి దేశ నాయకులకు జేజేలు

**11వ పోలీసు బెటాలియన్‌లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

సిద్దవటం, జనవరి 26, ప్రభాతవార్త:

సిద్దవటం మండలం 11వ పోలీస్ బెటాలియన్ భాకరాపేటలో జనవరి 26వ తేదీ 76వ భారత గణతంత్ర దినోత్సవం ఘనంగా వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 11వ బెటాలియన్ ఇన్‌ఛార్జి కమాండెంట్ డి.నాగేశ్వరప్ప హాజరయ్యారు. అనంతరం కమాండెంట్ చేతుల మీదుగా జెండాను ఎగురవేయడం జరిగింది.

## ఘనంగా ఘన స్వతంత్ర వేడుకలు



వీరబల్లి, జనవరి 26, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం 76వ గణ స్వతంత్ర వేడుకలు ఘనముగా నిర్వహించారు. మండలంలోని ఎంపీడీవో. ఎమ్మార్వో. పోలీస్ స్టేషన్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాలలో. ప్రభుత్వ పాఠశాలలు. గ్రామ సచివాలయాలలో అన్ని ప్రభుత్వ శాఖలలో తమ తమ అధికారులు జాతీయ జెండా ఎగరవేసి గణతంత్ర వేడుకలను జరుపుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ. రాజేంద్రనాథ్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేశారు, అదేవిధంగా గ్రామ సచివాలయంలో వైయస్సార్సీపి నాయకు లు. వీర నాగిరెడ్డి. సచివాలయ సిబ్బంది జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్దవటంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సిద్దవటం, జనవరి 26, ప్రభాతవార్త: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఫారెస్టు కార్యాలయంలో రేంజర్ కళావతి జెండాను ఎగురవేశారు. సిద్దవటం గ్రామ సచివాలయంలో సిద్దవటం గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య జెండాను ఆవిష్కరించారు. శ్రీనలంద హైస్కూలులో కరస్పాండెంట్ బాలు గారి వెంకట సుబ్బయ్య జెండాను ఎగురవేశారు. సిద్దవటం పోలీసు స్టేషన్‌లో ఏఎస్సై సుబ్బరామచంద్ర జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దారు కార్యాలయంలో మండల ఇన్‌ఛార్జి తహసీల్దారు మాధవీలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ రిపబ్లిక్ డే సందర్భంగా భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రజలకు మేలు జరిగే విధంగా కార్యాలయానికి వచ్చిన లబ్ధిదారులకు అంకిత భావంతో వారికి సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని ఆమె సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ పసుపులేటి శ్రీనివాసులు, వీఆర్ఓ కేశవులు, వీఆర్ఏలు వెంకటపతి, వెంకటేష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కడప కోర్టు ప్రాంగణంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు



కడప లీగల్, జనవరి 26, ప్రభాతవార్త: 76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.శ్రీదేవి కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనందరం ఈ ఏడాది 76వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని భారత రాజ్యాంగం 26 జనవరి 1950 నుంచి అమలులోకి వచ్చింది. అప్పటి నుంచి మనందరం ఈ రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వరాజ్యం వచ్చిన రోజు ఎందరో త్యాగ ఫలితమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎల్.వెంకటేశ్వరరావు, 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి దినబాబు, 6వ అదనపు జిల్లా న్యాయమూర్తి షేక్ ఇంతియాజ్ అహ్మద్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబాఫకృద్దీన్, సీనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్‌కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ప్రత్యూషకుమారి, ఎక్సైజ్ కోర్టు జడ్జి శ్రీమతి హేమ, స్రవంతి, కడప బార్ అసోసియేషన్ బార్ ప్రెసిడెంట్ గుర్రప్ప, జూనియర్ న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సంస్థాగత అభివృద్ధి కేంద్రం ద్వారా

## పునరావాస గ్రామాల నిర్వాసితుల ఉద్యోగులు గుర్తింపు

**- ప్రత్యేక కమిటీ ద్వారా రాష్ట్రష ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు సమాచార**

ఓబులవారిపల్లె, జనవరి 26, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎండీసీ సంస్థలో విధులు చేపడుతున్న మంగంపేట పునరావాస గ్రామాల నిర్వాసితులకు సంబంధించిన సర్వం కోల్పోయిన ఉద్యోగులను గుర్తించి వారి వివరాలను సేకరించి ఏపీఎండీసీ సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర కూటమి ప్రభుత్వం మొట్టమొదటి సారిగా సంచలనాత్మకమైన నిర్ణయం తీసుకొని ప్రత్యేకించి సంస్థాగత అభివృద్ధి కేంద్రం ద్వారా ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి నివేదికలను వివరాలను సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. సంస్థలో పనిచేస్తున్న అర్హత కలిగిన నిర్వాసితులు ఎవరూ ఇల్లు, భూములు కోల్పోయి ఉద్యోగంలో చేరిన వారు ఎవరు అనే విషయాలపైన ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో నిర్వాసితులకు మంచి జరిగే సమయం ఆసన్నమైనట్లు పలువురు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అర్హత కలిగిన వారికి సంబంధించిన వివరాలను వారి పేర్లను ప్రభుత్వానికి పంపించే యోచనలు ఈ కమిటీ నిర్ణయం తతీసుకున్నట్లు సమాచారం. ఏది ఏమైనా మంగంపేట పంచాయతీలో పునరావాస గ్రామాలకు సంబంధించిన నిర్వాసితులు ఎవరూ ఔట్‌సోర్సింగ్ తదితర వివరాలను సేకరించినట్లు విశ్వసనీయ సమాచారం. ఉదోయ్యగులు వివరాలను సేకరించే యోచనలో అధికారులు ఉన్నారనే తెలుస్తోంది. ఏది ఏమైనా పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

### శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




రాయచోటి జనవరి 26 ప్రభాత వార్త

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారంనాడు డెబ్బై ఆరవ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా శ్రీసాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి అధ్యాపకులకు, విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు

### రాయల్ యూత్ సొసైటీ నిర్వహించిన వైద్య శిబిరం కు విశేష స్పందన

మదనపల్లి క్రైమ్, జనవరి 26 ప్రభాతవార్త.

రాయల్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం కు మంచి స్పందన వచ్చినట్టు నిర్వాహకుడు ప్రసాద్ కుమార్ తెలిపారు. బెంగళూరు వైదేహి హాస్పిటల్ రాయల్ యూత్ సొసైటీ, రాయల్ మహిళా యూత్ సొసైటీలు సంయుక్తంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 720 మందికి పైగా వైద్య పరీక్షలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాయల్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వైదేహి హాస్పిటల్ వైద్యులచే వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ వైద్య శిబిరంలో గుండె, కిడ్నీ, క్యాన్సర్, గ్యాస్ట్రిక్, న్యూరో విభాగాలు చెందిన వైద్యులు రావడం జరిగింది అన్నారు. శిబిరంలో వచ్చినవాళ్లు 600 మందికి ఈసీజీలు, ఇతర వైద్య చికిత్సలు నిర్వహించగా, 120 మందికి ఈ కో చికిత్సలు చేయడం జరిగింది అన్నారు. రామచంద్ర, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మునిగోపాలకృష్ణ, ధనలక్ష్మి, వైయస్ మునిరత్నం, సౌజన్య లక్ష్మి, గుల్నాజ్, నాగ దుర్గ, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభచాటిన పోలీసులకు అవార్డుల ప్రధానం



మదనపల్లి క్రైమ్, జనవరి 26 ప్రభాతవార్త.

విధి నిర్వహణలో ప్రతిభ చాట్టిన పలువురు పోలీసులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి అవార్డును ప్రధానం చేశారు. మదనపల్లి డిఎస్పి కొండయ్య నాయుడు, రెండవ పట్టణ సిఐ రామచంద్ర, ఏ ఎస్ ఐ రమణ, బండి శివకుమార్, నరేంద్ర లు ఉత్తమ ప్రతిభ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డులను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, కలెక్టర్ శ్రీధర్ చామకూరి చేతుల మీదుగా ప్రదానం చేయబడింది. ఆదివారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో జరిగిన వేడుకలలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వారిని అభినందించి, అవార్డులు అందజేశారు. అవార్డులు పొందిన వీరిని ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు అభినందించారు. అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ ఈ అవార్డులు తమపై మరింత బాధ్యత పెంచాయన్నారు.

### ఎమ్మెల్యే వరద ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రొద్దుటూరు జనవరి 26 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయం నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆదివారం టిడిపి కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన స్వాతంత్ర సమరయోధుల గురించి కొనియాడారు ఈ సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి సేవలను స్మరించుకున్నారు. కేక్ కట్ చేసి ప్రొద్దుటూరు ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు స్థానిక గాంధీ రోడ్డులో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు

### అమరవీరుల త్యాగఫలమే ఈ స్వరాజ్యం తాసిల్దార్ సయ్యద్ అహ్మద్



పెద్దమండెం జనవరి 26 ప్రభాత వార్త

ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు అంటూ అమరవీరుల త్యాగఫలమే ఈనాటి ఈ స్వరాజ్యం ఈ గణతంత్ర వేడుకలను జరుపుకుంటున్నామని అన్నారు ఆదివారం 76వ గణతంత్ర వేడుకలను జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేశారు అనంతరం జాతీయ గీతాలను ఆలపించి రిపబ్లిక్ డే ప్రాముఖ్యతను వివరించారు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

